తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

1 సెప్టెంబర్2024

సంపుటి : 02

సంచిక : 89

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

## హుస్సేన్ సాగర్, నాగార్జున సాగర్‌లపై ఫోకస్

- సాగర్ వరకు ఫోర్‌లేన్ల రహదారి నిర్మాణం
- సాగర్‌లో బిద్దిజమ్ థీమ్ పార్క్ అభివృద్ధి








తరంగాలు/హైదరాబాద్,

టూరిజం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. హైదరాబాద్ సహా నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ - నాగార్జునసాగర్ ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?ని నిర్మించడానికి ప్రభుత్వం

-మిగతా 2 లో



## సెప్టెంబర్‌లో భారీ వర్షాలకు అవకాశం

### భారత వాతావరణ విభాగం అంచనా

న్యూఢిల్లీ,

:సెప్టెంబర్‌లో దేశలో సాధారణ వర్షపాతం కంటే అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. అలాగే వాయువ్య భారతదేశం, దాని పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.కొన్ని ప్రాంతాల్లో వరదుల కూడా సంభవించే అవకాశాలుఉన్నట్టు అంచనా వేసింది. దీర్ఘకాల

-మిగతా 2 లో

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి



- పరిస్థితినైనా ఎదుర్కోవాలి
- వరదప్రాంతాల్లో ప్రజలను హెచ్చరించండి
- వర్షాల నేపథ్యంలో కలెక్టర్లకు సిఎస్ సూచనలు

హైదరాబాద్, వర్షాల వల్ల ఎలాంటి ఆకస్మిక విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్‌ఎంసీ,

-మిగతా 2 లో

# మహిళలపై నేరాల్లో సత్వర న్యాయం జరగాలి

- అదే వారి భద్రతకు భరోసా ఇస్తుంది
- ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సులో ప్రధాని మోడీ



తరంగాలు-న్యూఢిల్లీ,

మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

-మిగతా 2 లో



## కాశ్మీర్ ఎన్నికలపై కాంగ్రెస్ నజర్

### 4న ఎన్నికల ర్యాలీకి రాహుల్ నిర్ణయం


శ్రీనగర్,

కిలకమైన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ గాంధీ సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీన రెండు ఎన్నికల ర్యాలీల్లో రాహుల్ పాల్గొంటున్నారు. కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుతో ఈ ఎన్నికలకు వెళ్తున్నాయి. రెండు పార్టీల అభ్యర్థుల తరపున

-మిగతా 2 లో



# రేవంత్ రెడ్డి ఫెయిల్యూర్ సీఎం



- విద్యార్థులు రోడ్డెక్కినా చలనం లేదు
- పురుగుల అన్నంతో విద్యార్థులకు నరకం
- పాలమాకుల కస్తూర్బా విద్యాలయం సందర్శన
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు విమర్శలు

తరంగాలు-రంగారెడ్డి,

రేవంత్ రెడ్డి యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్.. నువ్వు పూర్తిగా విఫలం అయిపోయావు అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది, సోషల్ వెల్ఫేర్ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది మీ శాఖలోనే ఈ రకంగా

-మిగతా 2 లో



## పటాన్ చెరువు లో హైడ్రా కమిషనర్ పర్యటన

- సాకి చెరువుల అక్రమ కట్టడాల పరిశీలన
- చెరువుల 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు గుర్తింపు
- పలుచోట్ల అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితా సిద్ధం

తరంగాలు-హైదరాబాద్,

నగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పంజా కొనసాగుతోంది. ఇప్పటికే పలు చోట్ల కూల్చివేతలు చేపట్టారు. శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్

-మిగతా 2 లో

## మూడు రాష్ట్రాలకు కొత్తగా పిసిసి అధ్యక్షులు

- తెలంగాణకు మహేశ్ కుమార్ గౌడ్
- బెంగాల్‌కు దీపాదాస్ మున్షీ
- కేరళకు కెసి వేణుగోపాల్
- కాంగ్రెస్ వర్గాల సమాచారం



న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్టీ 3 రాష్ట్రాలకు పీసీసీ అధ్యక్షుల ఎంపికను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. సదరు జాబితా సిద్ధమైందనిఆదివారం ఉదయంలోపు పేర్లను

-మిగతా 2 లో



# దోచిన సొమ్మును విదేశాల్లో దాచారు

- బీఆర్ఎస్ అవినీతితో ప్రజాధనం దుర్వినయోగం
- ఏమొహం పెట్టుకుని కేసీఆర్ మళ్లీ వస్తారు
- 2 లక్షల రుణమాఫీచేసి చూపించాం
- రామగుండం బహిరంగ సభలో డిప్యూటి సీఎం భట్టి

తరంగాలుపెద్దపల్లి, బీఆర్ఎస్ నేతలు దోచిన సొమ్మును విదేశాల్లో దాచిపెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రామగుండం బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. ఏ మొహం పెట్టుకుని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ కానీ రైతులెవరూ అధైర్య పడొద్దని సూచించారు.

-మిగతా 2 లో

# టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

(మొదటి తరువాయి)

ప్లాన్ చేస్తోంది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ స్థాయి బుద్ధ మ్యూజియంను ఏర్పాటు చేయను న్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ టూరిజంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు . ఇందులో భాగంగా హైదరాబాద్-నాగార్జున సాగర్ మధ్య ఫోర్ లేన్ రోడ్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే హుస్సేన్ సాగర్ చుట్టూ చుట్టూ స్కై వాక్ వే నిర్మించాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని అధికారులకు సీఎం సూచించారు. అనుభవమున్న కన్‌స్టలెన్సీలు,నిపుణులతో అంతర్జాతీయస్థాయి నమూన డిజైన్లు తయారు చేయించాలన్నారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్? కోర్టులు, వివిధ స్టాళ్ల ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీ లో సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధారామాలు, పర్యాటక స్థలాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దేశ విదేశాల్లోని టూరిస్టులను ఆకర్షించేందుకు ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్ ను పంపించింది. రూ. 25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. టితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ను ఈ ప్రణాళిక లో భాగం చేయనుంది. నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేస్తారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్ లో విహారించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందించనున్నారు. గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆక్రమణలుంటే తొలగించాలని, అక్కడున్న ఇండ్ల వాసులు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మహిళలపై నేరాల్లో సత్వర న్యాయం జరగాలి

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తు న్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా అత్యాచార ఘటనల్లో వీలైనంత త్వరగా న్యాయం జరగాలన్నారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణంతో పాటు భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టుపై కానీ న్యాయవ్యవస్థపై కానీ ఎవరూ ఎప్పుడూ అవిశ్వాసంగా మాట్లాడ లేదన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని మోదీ అన్నారు. మ్జ్ఞ్గ÷న్సీ విధించడాన్ని 'చీకటి' కాలంగా అభివర్ణించిన ప్రధాని, ప్రాథమిక హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలపై, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను కాపాడిందని కొనియాడారు. గత పదేళ్లలో కోర్టుల మోడరనైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ రెండు రోజుల న్యాయ సదస్సులో చాలా కీలకమైనటువంటి చర్చ జరగనుందని మోదీ అన్నారు. 140 కోట్ల దేశ ప్రజల సంకల్పం ఒకటేనని.. అదే వికసిత్ భారత్ అని అన్నారు. భారత న్యాయ వ్యవస్థకు జిల్లా కోర్టులు చాలా కీలకమని పేర్కొన్నారు. జిల్లా కోర్టుల్లో నాలుగున్నర కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మోదీ తెలిపారు.

# పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ పర్యటన

(మొదటి తరువాయి)

పటాన్‌చెరులో సుడిగాలి పర్యటన చేపట్టారు. స్థానిక సాకి చెరువును పరిశీలించారు. ఇక్కడ కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే చెరువులో 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చెరువు వద్ద తూములు బంద్ చేసి ఇన్‌కోర్ సంస్థ అపార్టుమెంట్ కట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అపార్టుమెంట్‌ను రంగనాథ్ పరిశీలించారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌కు నోటీసుల ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. సోషల్‌మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇదిలావుంటే హైడ్రా బుల్డోజర్ చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారి పైకి మళ్లిన విషయం తెలిసిందే. అసలు చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరనేది ఆరా తీసి మరీ 50 మందికి పైగా అధికారులను జాబితాను తయారు చేయడం జరిగింది. మొత్తానికి అధికారుల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా సైబరాబాద్ ఈవోడబ్ల్యూ వింగ్ అధికారులు ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశారు. వారిలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏకు చెందిన అధికారులు ఉన్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధామ్స్.. బాచుపల్లి ఎంఆర్ఓపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్ పై కేసు నమోదైంది. హైడ్రా సిఫారసుల మేరకు ఆయా అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. హైదరాబాదులో చెరువుల్లో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో కేసులను సీపీ అవినాష్ మహంతి నమోదు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫుల్ పవర్స్‌తో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో 72 బృందాలను ఏర్పాటు అయ్యాయి. అదనపు సిబ్బందితో హైడ్రా మరింత స్టాం÷-రగ్‌గా తయారైంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకూ అన్ని హైడ్రా డైరెక్షన్‌లోనే జరగనున్నాయి. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ సైతం ఏర్పాటు కానుంది. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో నోటీసులు ఇప్పించగా.. ఇకపై హైడ్రా పేరుతోనే నోటీసులు జారీ కానున్నాయి.

# రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సీఎం

(మొదటి తరువాయి)

జరుగుతుంటే నువ్వు ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ మాటలు కోటలు దాటుతాయి.. చేతల్లో మాత్రం శూన్యం. విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ సీఎం దగ్గరే ఉన్నాయి. కానీ హాస్టల్ విద్యార్థులకు అందాల్సిన కాస్మోటిక్ ఛార్జిలు అందడం లేదు. మెస్ బిల్లులు విడుదల చేయడం లేదు. పిల్లలకు పురుగులతో కూడిన అన్నం పెడుతున్నారు. మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే యూ ఆర్ ఏ ఫెయిట్యూర్ చీఫ్ మినిస్టర్. యూ ఆర్ ఫెయిల్ టేక్ కేర్ ఆఫ్ ద స్కూల్స్ అండ్ రెసిడెన్సియల్స్ స్కూల్స్.. నీవు పూర్తిగా విఫలం అయ్యావు. మాటలు కాదు.. యాక్షన్‌లో చేసి చూపించు. పిల్లల గురించి ఆలోచించు అని హరీశ్‌రావు సూచించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎలా గుంజుకుందాం.. ప్రతిపక్షాల గొంతు ఎలా నొక్కుదాం.. ఎలా ఇబ్బంది పెడుదామని ఆలోచిస్తున్నావు.. పాలన వదిలిపెట్టావు. నేల విడిచి సాము చేస్తున్నవ్. పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టు. చక్కగా చదువు చెప్పే పని చేయ్. ఆ పని చేత కాదు. మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పని చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ పిల్లలను చూసి సోయి తెచ్చుకుని గురుకులాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ఈ ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని నిలదీశారు. ఆడపిల్లలు రెండు కిలోమీటర్లు నడిచి జాతీయ రహదారి మీద ధర్నా చేస్తే ఈ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు స్పందన లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల బాధ తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాం. పిల్లల కళ్లలో నీళ్లు కారిపోతున్నాయి. దుఃఖాన్ని ఆపులేకపోతున్నారు. భయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే విపరీతంగా కర్రలు విరిగిపోయేలా కొడుతున్నారని ఏడుస్తున్నారు. పిల్లల పరిస్థితి చూస్తుంటే మా కళ్లల్లో కూడా నీళ్లు ఆగలేదు. అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే, వాటిని తీసేసి తినండిని టీచర్లు చెబుతున్నారని పిల్లలు చెప్పారు. పాఠాలు సరిగా చెప్పడం లేదు. మంచి భోజనం లేదు. కనీస సౌకర్యాలు కూడా లేవని పిల్లలు బాధపడుతున్నారు. ఒక జత బట్టలు మాత్రమే ఇచ్చారని ఆరో తరగతి పిల్లలు చెబుతున్నారు. బుక్స్ కూడా ఇవ్వలేదు. బట్టలు రావు.. పుస్తకాలు రావు.. కడుపు నిండా భోజనం పెట్టే పరిస్థితి లేదు. గతంలో కేసీఆర్ సన్నబియ్యంతో భోజనం పెడితే.. ఇవాళ గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. ప్రతి రోజు కోడిగడ్డు ఇవ్వాలని ఉంది. వారానికి రెండుసార్లు ఇస్తున్నారు. ఆ కోడిగుడ్లు వాసన వస్తున్నాయని, వాటిని తినకలేకపోతున్నామని పిల్లలు బాధపడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఈ ప్రభుత్వంలో కస్తూర్బా విద్యాలయాలతో పాటు ఇతర గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. విషాహారం తిని పిల్లలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటి వరకు 500 మంది దాకా ఆస్పత్రి పాలయ్యారు. 38 మంది చనిపోయారు. ఒక వైపు పాము కాట్లు, మరో వైపు ఎలుకలు కొరుకుతున్నాయి. అయినా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రామాయంపేట ఎస్సీ గురకులంలో 11 మంది, నల్లగొండ బీసీ గురుకులంలో 13 మంది విద్యార్థులను ఎలుకలు కొరకడంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. ఒకప్పుడు తెలంగాణ గురుకులాలు దేశానికి ఆదర్శంగా ఉండేవి. ఇవాళ తల్లిదండ్రులు కూడా కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కులం పేరుతో దూషిస్తున్నారని పిల్లలు చెబుతున్నారు. ఇప్పటికైనా రివ్యూ చేయండి.. టీచర్లందరిని మార్చండి. నాణ్యమైన భోజనం పెట్టండని రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

# సెప్టెంబర్‌లో భారీ వర్షాలకు అవకాశం

(మొదటి తరువాయి)

సగటు వర్షపాతం 167మి.మీలో 109 శాతంగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు శనివారం నాడు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహపాత్ర వాతావరణ శాఖ అంచనాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. సెప్టెంబరులో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిసర ప్రాంతాలు సహా వాయువ్య భారతదేశంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల వరదలు రావొచ్చని , కొండచరియలు, మట్టి దిబ్బలు విరిగి పడే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. అందుకే ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సెప్టెంబరులో ప్రతివారానికొకసారి బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణుల ఏర్పడే అవకాశం ఉందని. ఇవి పశ్చిమ వాయువ్య దిశగా రాజస్థాన్ వైపు వెళ్లొచ్చని, అలాగే హిమాలయాల వైపు మారొచ్చు అని , ఈ అల్పపీడన ద్రోణుల వల్ల దేశవ్యాప్తంగా గణనీయమైన మొత్తంలో వర్షాలు కురుస్తాయి వివరించారు.

# కాశ్మీర్ ఎన్నికలపై కాంగ్రెస్ నజర్

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం సాగించనున్నట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్ తెలిపారు. జమ్మూ, కశ్మీర్‌లోని ఎన్నికల ప్రచార సభల్లో సెప్టెంబర్ 4న రాహుల్ పాల్గొని, ప్రసంగిస్తారని చెప్పారు. సౌత్ కశ్మీర్ జిల్లాలోని దూరు నియోజకవర్గం నుంచి మీర్ పోటీ చేస్తున్నారు. దూరు స్టేడియంలో జరిగే ఎన్నికల ర్యాలీతో పాటు జమ్ములోని సాంగల్దాన్‌లో జరిగే ర్యాలీలో రాహుల్ పాల్గొంటారని మీర్ చెప్పారు. రాహుల్ తమ ఆహ్వానాన్ని మన్నించి వస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మొదట విడత ఎన్నికల్లో ఎన్నికల్లో భాగంగా రాహుల్ పర్యటన ఉంటుందని, తక్కిన రెండు ఫేజ్‌లలోనూ రాహుల్ జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తారని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా సహా 40 మంది స్టార్ క్యాంపయినర్లు ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారని తెలిపారు. ఖీజీరబీ ఉజీనిటరతి జా లతిబతిబి రాహుల్ గాంధీ మూాద్రోజుల ఆమెరికా పర్యటన జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సెప్టెంబర్ 18న జరగనుండగా కాంగ్రెస్ 9 మంది అభ్యర్థుల జాబితాను ఆగస్టు 27న విడుదల చేసింది.

# దోచిన సొమ్మును విదేశాల్లో దాచారు

(మొదటి తరువాయి)

గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలో ప్రజల మనసులు గెలుచుకుందన్నారు భట్టి. ఉద్యోగులకు ప్రతి నెల ఫస్ట్ కే జీతాలిస్తున్నామని చెప్పారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పాం చేసి చూపించామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రూ. కోటితో ఇన్సురెన్స్ చేశామన్నారు. విద్యుత్ కార్మికులు 24 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. థర్మల్ పవర్ ప్రాజెక్టు పెడ్తాం.. సోలార్ పవర్ ప్రాజెక్టు తెస్తామన్నారు భట్టి. పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ను అమ్ముతామన్నారు. సోలార్ పవర్ ఎ÷-లాంట్ లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏటా మహిళలకు 20 వేల వడ్డీలేని రుణాలిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు పెడతామన్నారు. గురుకులాల్లో చదివే బిడ్డలకు బెస్ట్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కట్టి తీరుతామన్నారు. సంపద మొత్తం ప్రజలకు పంచిపెడుతున్న ప్రభుత్వం తమదన్నారు. సింగరేణి ప్రజలు ఎంతో కష్టపడి పనిచేస్తేనే.. దేశం, రాష్ట్రంలో వెలుగులు ఉంటాయని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గోదావరిఖనిలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

(మొదటి తరువాయి)

సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండురోజులు పాటు అంత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ÷ర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణతో పాటు సరిహద్దుల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

## మూడు రాష్ట్రాలకు కొత్తగా పిసిసి అధ్యక్షులు

(మొదటి తరువాయి)

ప్రకటిస్తామని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు రాష్ట్రాలకుగానూ కొత్త పీసీసీలను ఖరారు చేసినట్లు సమాచారం. పశ్చిమ బెంగాల్ పీసీసీ చీఫ్‌గా దీపాదాస్ మున్షీ, కేరళకు కేసీ వేణుగోపాల్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు తెలుస్తోంది. కేరళకు సంబంధించి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కేసీ వేణుగోపాల్ స్థానంలో రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్, తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంఛార్జిగా దీపాదాస్ మున్షీ స్థానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భఘేల్‌ని నియమించనున్నట్లు తెలుస్తోంది. బొమ్మ మహేష్ గౌడ్ 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం, రహత్‌నగర్‌లో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో క్రియాశీలంగా పని చేసేవారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొన్నాళ్లు ఉన్నారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు.

# గణేష్ ఉత్సవాలు నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలి..

## -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తరంగాలు /మహబూబాబాద్**

గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తో చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని మినీ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో , డేవిడ్, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 7వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వహణ కొరకు విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్, విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు. నవరాత్రులు కొనసాగే ఉత్సవాలలో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలని వాలంటీర్లను నియమించుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కాలువల వద్ద పరిరక్షణకు సిబ్బంది కి విధులు కేటాయించాలన్నారు. మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనంలో గజ ఈత గాళ్లను మాత్రమే నియమించాలని మత్స్య శాఖ అధికారి ని ఆదేశించారు. పోలీస్ శాఖ క్రేన్ తోనే విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. అగ్నిమాపక , విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య శాఖ అధికారులు శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, మునిసిపల్ సంస్థ , అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు, ఈ సమన్వయ సమావేశంలో ఏఎస్పీ చెన్నయ్య, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదనరాజు ,జడ్పీ సీఈవో నర్మద, డిపిఓ హరిప్రసాద్, ఎక్సైజ్ అధికారి కిరణ్, ఆర్ అండ్ బీ ఈఈ భిమ్లానాయక్, ఐబీ ఈ ఈ సమ్మిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిదర్, మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, రవీందర్, శాంతి కుమార్, వెంకటస్వామి, నరేష్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ మోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు భద్రకాళి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన ప్రతినిధులు,నాయకులు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని నివాసం వద్ద పలువురు నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. జన విజ్ఞాన వేదికకు సంబంధించిన ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఐదవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. సూరారం డివిజన్ కు చెందిన నాయకులు స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడతానని వారికి హామీ ఇచ్చారు.

## దశదినకర్మకు హాజరైన కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం మంగమ్మ గూడెంలో శనివారం రోజు కూరెళ్ళ మాజీ ప్రధానోపాధ్యాయులు కడారి సతీష్ తండ్రి దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య బిఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ యువజన విభాగం మండల కార్యదర్శి నిమ్మనగోటి గణేష్ బిఆర్ఎస్వి మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ ఉపాధ్యాయులు నాతి మల్లేష్ గౌడ్ వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నోముల లక్ష్మయ్య దశదినకర్మకు హాజరైన మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల వాసుదేవ్ తండ్రి యగు నోముల లక్ష్మయ్య దశదినకర్మకు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సోమేశ్వర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తిలో ఎంతో కలా నైపుణ్యాన్ని సంపాదించుకున్న వ్యక్తి నౌముల లక్ష్మయ్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముకుందం రెడ్డి , తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,గడ్డం అంజిరెడ్డి ,ఎండీ సలీం ,అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరె రాములు,మాజీ సర్పంచ్ వెంకటయ్య , రమేష్, రవి ,గడ్డం నాగరాజు, ఆకుల భూపతిరావు, చల్ల మోహన్ రెడ్డి, గొట్టం విజేంద్ రెడ్డి, దూడల రమేష് ,అంకం రాజయ్య, నోముల ప్రభాకర్, దితరులు పాల్గొన్నారు.

## వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకండి

### -తహసిల్దార్ సూర్య నారాయణ



**పినపాక/తరంగాలు**

గత రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో వాగులు వంకలు పొంగి పొర్లే అవకాశం ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పినపాక తహసిల్దార్ సూర్యనారాయణ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు, స్థానిక యువకులు చేపల వేటకు సైతం వెళ్ళవద్దని సూచించారు. వర్ష ప్రభావంతో వాగులు వంకలు పొంగే ప్రాంతాలలో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు అన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బందికి అవసరమైతే సమాచారం ఇవ్వాలని కోరారు.

## మృతిని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక చేయూత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రాచమల్ల నారాయణ కుమారుడు శ్రీను ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ శనివారం రోజు వారి కుటుంబానికి 5000/-ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహ చారి,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండెగాని ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచమల్ల బలరాం, తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి అధికారులు ఇస్తున్న సందేశం ఏమిటి?

# శాసన సభ్యుడినీ ఆగౌరవపర్చడమా?

-భువనగిరి లో మంత్రుల పర్యటన సందర్భంగా మాదిగ జాతీ ముద్దు బిడ్డ యం ఎల్ ఏ వేముల వీరేశంకు ఎదురైనా ఘటన విచారకరం

- తక్షణం యం ఎల్ ఏ వీరేశానికి పీడిత వర్గాల సమాజానికి క్షమాపణ చెప్పాలి
- ప్రోటోకాల్ విస్మరించి న అధికారుల పై,ఎం ఎల్ ఏ విరేశాన్ని అడ్డుకున్న పోలీస్ అధికారులపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు
- యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ


**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశం కోసం ముఖ్య అతిథులుగా విచేస్తున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను సమావేశానికి ఆహ్వానించడం కోసం మిగతా ప్రజా ప్రతినిధులతో పాటు హెలిపాడ్ దగ్గరకు వెళ్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే మాదిగ జాతీ ముద్దు బిడ్డ వేముల వీరేశాన్ని వెళ్లనివ్వకుండా ప్రోటోకాల్ విస్మరించి పోలీస్ అధికారులు అడ్డుకోవడం విచారకరం. ఈ సంఘటన యావత్ మాదిగ, దళిత, పీడిత వర్గాల సమాజాన్ని కలచి వేసింది. ఒక నియోజకవర్గానికి రాజ్యాంగ బద్ధంగా ప్రజల ఓట్లతో ఎన్నికైన శాసన సభ్యుడినే ప్రోటోకాల్ పాటించకుండా అడ్డుకోవడంతో సాధారణ సగటు సమాజానికి అధికారులు ఎలాంటి సందేశం ఇస్తున్నారని, ఇది పీడిత వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ఎమ్మెల్యే వేముల వీరేశంకు పీడిత వర్గాల సమాజానికి క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. శాసన సభ్యులు ప్రోటోకాల్ పరిధిలో వస్తారని మరి ఎమ్మెల్యే వీరేశం పేరు ప్రోటోకాల్ జాభితాలో చేర్చలేదా? చేర్చకుంటే ప్రోటోకాల్ జాభితా రూపొందించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేదా ప్రోటోకాల్ జాభితాలో ఎమ్మెల్యే వీరేశం పేరు చేర్చినా కూడా భద్రత కల్పిస్తున్న పోలీస్ అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా అడ్డుకుంటే ఆ అడ్డుకున్న పోలీస్ అధికారులపై విచారణ జరిపి సంఘటనకు కారకులేవరో తేల్చి వారిపై ఉన్నత స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు. లేకుంటే దీనిపై పీడిత వర్గాల సమాజాన్ని ఏకం చేసి ఉద్యమాలు చెపడుతామని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పింగల్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండల కేంద్రానికి చెందిన పెద్దింటి భగవంత్ రెడ్డి కుమారుడు లవ కుమార్ రెడ్డి - స్వాతి రెడ్డిల వివహ వేడుకకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.వారితో పాటు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు





**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లకు మార్గం ఫౌండేషన్ & స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్ట్ ల విజ్ఞాపన**
**-సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏ**

తరంగాలు / పాలకుర్తి
తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని, ఇందుకనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించే విధంగా ఆయన దృష్టికి తీసుకెళ్లాలని మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్ట్ ల ప్రతినిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఒక విజ్ఞాపన పత్రం అందించారు. ఇప్పటికే పాలకుర్తి ప్రాంత ప్రజలు, సాహితీ ప్రముఖులు, సోమనాథ కళా పీఠం వంటి పలు సంస్థలు ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తున్న విషయం చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఈ విశ్వ విద్యాలయ పేరు మార్పు విషయంలో తమ వంతు బాధ్యతగా పాల్కురికి సోమనాథుడి ప్రాశస్త్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి, సోమనాథుడు పేరు పెట్టాలని కోరుతాం అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కూడా కలవగా, వారు కూడా సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి లను ఆయా సేవా సంస్థల ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రం అందించిన వారిలో ఆయా సంస్థల గౌరవ అధ్యక్షులు డా. మార్గం లక్ష్మీ నారాయణ, అధ్యక్షులు మార్గం సాయి సందీప్ తేజ, తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ ఎట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, బిజ్జాల సోమన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**-డాక్టర్ దుర్గాభవాని**



పినపాక/తరంగాలు
పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులు రాకుండా నివారించవచ్చని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. శనివారం పినపాక మండల పరిధిలోని పెంటన్నగూడెం బొమ్మరాసిపల్లి గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వర లక్షణాలు ఉన్న వ్యక్తుల నుండి రక్త నమూనాల సేకరించారు. అనంతరం గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేశారు. ఫ్రిజ్లు కూలర్లు కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ వస్తువులు బయటపడవేయ వద్దని పంచాయతీ వాహనం వచ్చినప్పుడు ఇవ్వాలని సూచించారు. చికెన్ గున్యా డెంగ్యూ, మలేరియా వ్యాధి లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

## మోత్కూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన డి నాగరాజు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దొమ్మేటీక నాగరాజు. వారు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలమకూర్ కేజీబీవీలో పిల్లల పై జరిగిన దౌర్జనానికి టీచర్లపై చర్యలు తీసుకోవాలి


**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కూరెళ్ళ రమేష్ మాదిగ**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమకూరు కేజీవీబీ గురుకులపాఠశాలలో జరిగిన ఉదాంతం పిల్లలు మీడియా ద్వారా మాట్లాడుతున్న మాటలు వింటుంటే నా హృదయం కల్చివేచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ కూరెళ్ళ రమేష్ మాదిగ అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల పేద తల్లిదండ్రులు మేము పడ్డ కష్టాలు మా పిల్లలు పడొద్దు అని విద్య ద్వారానే కష్టాలు తొలుగుతాయని అందుకు అనువైన ప్రదేశాలు గురుకుల పాఠశాలలు అని పిల్లలను గురుకుల పాఠశాలలకు పంపితే అక్కడ పాఠాలు చెప్పవలసినటువంటి టీచర్ అమ్మలు పాఠాలు చెప్పకుండా పిల్లలను హింసిస్తూ కులం పేరుతో దూషిస్తూ కర్రలతో కొడుతూ బండ బూతులు తిడుతూ పిల్లలను నానా రకాలుగా వేధిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాటుబడ్డ పాలమకూరు కేజీవీబీ గురుకుల పాఠశాల టీచర్లపై మరియు నర్సు పై ఎమ్మటే తగు చర్యలు తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేస్తూ వారిని ఎమ్మటే సస్పెండ్ చేయాలని అలాగే నర్సును కూడా సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు అందించండి

**-ఏవో వెంకటేశ్వర్లు**



పినపాక/తరంగాలు
రైతులకు రుణమాఫీ కాని వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పినపాక ఏవో వెంకటేశ్వర్లు తెలియజేశారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం రైతు వేదికలో రుణమాఫీ కానీ రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించామని తెలియజేశారు. కుటుంబాల ఆధారంగా వర్గీకరణ చేసి కుటుంబం ఫోటో సైతం ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.రుణమాఫీకి అన్ని అర్హతలూ ఉండి మాఫీ కాని రైతులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రేషన్ కార్డులు లేకపోవడం ద్వారా కుటుంబ నిర్ధారణ కాకపోవడం,ఆధార్ కార్డుల్లో తప్పులుండటం, బ్యాంకు-ఆధార్ వివరాల్లో తేడాలుండటం,పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవటం, అసలు-వడ్డీ లెక్కల్లో తేడాలు ఉండటం కారణంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టినట్టుగా ఏవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి

**-ఎస్సై నరేష్**




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కి వచ్చే వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయదల్చుకున్న వారందరూ కచ్చితంగా పోలీస్ స్టేషన్లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని పర్మిషన్ తీసుకోవాలని ఎస్సై నరేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని పలు గ్రామాల పెద్ద మనుషులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్సై నరేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఏడో తారీఖున జరిగే వినాయక చవితి పండుగకు గ్రామాలలో విగ్రహాల ఏర్పాటు చేయదలచిన వారందరూ ఒక్క అడుగు బొమ్మ మొదలుకొని ఆపై బొమ్మలు పెట్టే వారందరూ ముందస్తుగా పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకొని. కమిటీ పేరు, మేనేజ్మెంట్ చేసే వారి పేరు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని మైక్ పర్మిషన్, ఎలక్ట్రిసిటీ పర్మిషన్ తీసుకోనీ పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. అలాగే పండగ మొదటి రోజు నుండి అన్ని గ్రామాలు విజిట్ చేయడం జరుగుతుందని పర్మిషన్ తీసుకోకుండా విగ్రహాలు ఏర్పాటు చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఉమాపతి, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్స్ సైదులు, మోహన్, ఉష తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి గ్రామం ఉద్యమ కేంద్రంగా మారాలి

**-జూలకంటి రంగారెడ్డి**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ మండలం తక్కేళ్లపాడు గ్రామంలో కామ్రేడ్ మైనం కిషన్ రావు 34వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులను ఒడిచి పట్టుకోవాలంటే ప్రతి గ్రామం ఒక ఉద్యమ కేంద్రంగా మారాలి" అని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం గ్రామస్థాయిలో ప్రజల సంఘీభావంతో ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉందని, అటువంటి ఉద్యమాల ద్వారా మాత్రమే పాలకులు తమ తప్పులను సరిదిద్దుతారని ఆయన పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 5 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయండి

**-రేసు ఎల్లయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**



పినపాక/తరంగాలు
సెప్టెంబర్ 5న గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని దీనికి పెద్ద ఎత్తున పినపాక నియోజకవర్గం నుండి వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పేరాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం నాడు మణుగూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అటవీ హక్కుల సంరక్షణ చట్టం. ఆర్ఎఫ్ఆర్. ౨2005 ను వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు మరియు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాడి సాధించుకున్నాయి. ఈ చట్ట ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,80,000 ఎకరాలకు పోడు భూములకు పేదలకు పట్టాలు అర్హత పొందారు. అనేక పోరాటాల ఫలితంగా ఒకటి 51 లక్షల ఎకరాలకు పట్టాలు మంజూరయ్యాయి. ఇంకా గిరిజన గిరిజన, గిరిజనేతరుల పేదలకు మొత్తం ఒకటి పాయింట్ 30 లక్షల ఎకరాలకు పట్టాలు రావాల్సి ఉంది. గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వడంలో విఫలమైంది . రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సాగులో ఉన్న పోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు, అలాగే ప్రజా పాలనలో గుర్తించిన ప్రజా సమస్యలను ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పని 200 రోజులకు పని కల్పించాలని, ఉపాధి హామీ కూలీలకు రోజుకి 700 రూపాయలు వేతన ఇవ్వాలని, సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వృద్ధాప్య, వితంతు వికలాంగుల, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, తదితర డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 5 గురువారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నామని, దీనికి పెద్ద ఎత్తున ప్రజలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు అందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సొందే కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడండి.

**-సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ ఎస్ రమేష్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబూ రావు**



**పినపాక/తరంగాలు**
పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలని మెరుగైన విద్యాబోధనకు చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరు కు చెందిన సామాజిక సేవకులు కర్నె బాబూ రావు శనివారం నాడు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ మణుగూరు ఏరియా కరస్పాండెంట్ ఎస్ రమేష్ ఏరియా (అదికార ప్రతినిధి) కి వినతిపత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబూ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా పీ వి కాలనీ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న హైస్కూల్ లో నిబంధన ప్రకారం తగు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా బోధన నత్తనడకన కొనసాగుతోందని పాఠశాలలు ప్రారంభించి నాలుగు నెలలు గడచినా పదవ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ,బయాలజీ మాధ్యమాలకు సంబంధించి ఉపాధ్యాయులు లేరని కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు కాంట్రాక్టు గడువు ముగిసిపోవడం మరి కొంతమంది ఉపాధ్యాయునిలు ప్రసూతి సెలవులో ఉండటం ఈ సమస్య ఉత్పన్నమైందని తెలిసిందన్నారు. దీంతోపాటు సెక్షన్లు విభజించకుండా 100 మంది విద్యార్థుల్ని ఒకే రూమ్ లో కూర్చోబెట్టడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతున్నారన్నారన్నారు, అనారోగ్య సమస్యలు కూడా ఉత్పనమవుతాయని అభిప్రాయపడ్డారు. దయచేసి ఉపాధ్యాయులు అందరూ విధులకు హాజరయ్యేలా చూడడంతో పాటు సెక్షన్లను విభజించాలని డైనింగ్ హాల్ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని సింగరేణి పాఠశాలకు ఉన్న పేరు ప్రఖ్యాతులకు భంగం వాటిల్లకుండా విద్యాబోధన క్రమశిక్షణ ఉండేలా చూడాలని ఆయన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులను కోరారు. రమేష్ సానుకూలంగా స్పందించినందుకు కర్నె బాబురావు ధన్యవాదాలు తెలిపారు .

# యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు అభినందనీయం

**యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు అభినందనీయం**
**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ బీర్ల ఐలయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శనివారం రోజు యదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిటిడి అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. దీంతోపాటు యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు చాలా వరకు అర్థవంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని,ఇప్పటి వరకు జరిగిన పనులపై నివేదికను అందించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి కూడా ఆలేరు నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టూరిజంలో భాగంగా యాదగిరిగుట్టలో అన్ని సౌకర్యాలు, అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ నాయకత్వంలో ఇప్పటికీ పూర్వ వైభవం కోసం అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

# హెచ్ఏఎల్ లో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కూటమి గెలుపు



**బాలానగర్ తరంగాలు**
బాలానగర్ పరిశ్రమ హెచ్.ఏ.ల్ లో జరగిన ఎన్నికల్లో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కూటమి 17 ఓట్ల మెజారిటీ తో బి.యం.యస్ పై గెలిచింది.యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, హానరబుల్ ప్రెసిడెంట్ విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కూటమి గెలిపించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామ్మన్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యంతో చర్చించి త్వరలో పరిష్కరిస్తామన్నారు.కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గణేష్, సిబ్గతుల్లాహ్, ప్రవీణ్, చంద్రరావు నాయక్,సురేష్,రాంచందర్, వెంకటపతి, అన్వర్, జోగారావు, చిలుక రాందాస్, సునీత,లత,నీలవేణి,బాబీ,మంజుల,భారతి, అనిత, సుధీర్,కుతాది కృష్ణా,అనిల్ రెడ్డి,కృష్ణా బాబు,సుందర్రాజు, శ్రీనివాస్, అశోక్, ప్రభాకరరెడ్డి,పోలేపల్లి శ్రీకాంత్,ఆంజనేయులు,అశోక్, శ్రీకాంత్ యాదవ్, ముజీబ్,శ్రీను,నాగార్జున,సింహాచలం,వెంకటేష్,రాఘవేంద్ర,షుకూర్,పురుషోత్తం, నవీన్, శ్రీకాంత్, రామారావు, కృష్ణారావు, ఆదిరెడ్డి, నాగరాజు, రెహ్మాన్,భాగ్య, జాహ్నవి, షాబుద్దీన్, పరమేష్, ఆది, దీప్రాజ్,రమణ,ఇతర కార్యవర్గ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫాగింగ్ లేదు..బ్లీచింగ్ కరువు

**-అపరిశుభ్రంగా పల్లెల పరిసరాలు..**
**-వేగంగా పల్లెలపై పంజా విసురుతున్నా డెంగ్యూ,టైఫాయిడ్ ,మలేరియా**
**-నిద్ర మత్తులో అధికారులు**

**తరంగాలు న్యూస్-నర్సింహులపేట**
అసలే వానాకాలం.. ఆపై సీజనల్ వ్యాదులు వేగంగా ప్రభలుతుండటం తో పల్లె వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. పల్లెల్లో అపరిశుభ్ర వాతావరణంలో దోమలు,ఈగలు స్వైర విహారం చేస్తుండటం వల్ల ప్రజలు సీజనల్ వ్యాదులైన డెంగ్యూ,టైఫాయిడ్,మలేరియా వంటి రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.. రెక్కడితేనే డొక్కాడని ప్రజలకు సీజనల్ వ్యాదులు మూలిగే నక్క పై తాటి పండు అన్న చందంగా మారీ అప్పుల పాలు అవ్వడమే కాకుండా ప్రాణాలను సైతం పోగొట్టుకునే పరిస్తితికి తీసుకొస్తుందని వాపోతున్నారు.. నియోజక వర్గంలోని గ్రామ పంచాయితీలలో బ్లీచింగ్, ఫా గింగ్ కి ప్రజలు బెగ్గింగ్ చేయాల్సి వస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పల్లె పరిసరాలపై దృష్టి సారించి ప్రజలను రోగాల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు..

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**
సమాజంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చిట్టి మల్ల కృష్ణమూర్తి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జఫర్ గడ్ లో వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని వచ్చిన భక్తుల సౌకర్యార్థం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ అన్నదానం వంటి పవిత్రమైన కార్యక్రమం మరొకటి లేదని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుండి గుట్టపైకి ఎక్కిన భక్తుల కోసం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు శ్రావణమాసంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని, సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు పాలకుర్తి రాజయ్య, బోనగిరి శ్రవణ్ కుమార్,రమేష్,మణికాంత్, గందె సీతారాములు,అంచురి యుగేందర్,నాగరాజు, హరి శంకర్,సోమేశ్వర్, రేవూరి శ్రీనివాస్,కమల, అనూష, శ్రావ్య,ధనలక్ష్మి,వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వరిగ్గీకరణకు వ్యతిరేకం గా భద్రాచలం లో మాలల రిలే నిరాహార దీక్షలు.

**-జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు సుప్రీం కోర్టు ఇచ్చినటువంటిలి లిఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలని రెండవ రోజూ కు చేరిన రిలే నిరాహారదీక్షలు. ఈ యొక్క దీక్షలను ఉద్దేశించి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు భారత రాజ్యాంగ విరుద్ధం రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 ప్రకారం సుప్రీం కోర్టు కు తీర్పు ఇచ్చే అధికారం లేదు పార్లమెంట్ లో రాష్ట్రాల అభిప్రాయం మేరకు మెజారిటీ కై రాష్ట్రపతి ఆమోదం పొందాలి అలా కాకుండా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మోడీ కనుసన్నలలో సుప్రీం కోర్టు తీర్పు వెలువడింది కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న దళిత ఒక వర్గాన్ని పావుగా వాడుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ వర్గీకరణ కుట్ర అని నా దళిత సోదరులు గమనించాలి ఎట్టి పరిస్థితుల్లోనూ వర్గీకరణ ను జరగబోనివ్వమని ఐక్యంగా దళితులందరిని ఏకం చేసి రాజ్యది కారం వైపు అడుగులు వేయాలి రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్న దళితులను వర్గీకరణ అంశం తెరవైపు తీసుకు వచ్చి దళితుల మధ్య చిచ్చు పెట్టే తీర్పు అని రాబోవు రోజుల్లో మోడీ పాలనను అంతం చేయడం ఖాయమని సెప్టెంబర్ 4 వ తారీఖున రాష్ట్ర వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు కై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు.. ఈ యొక్క కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ,ముంపు మండలాల ఇంచార్జ్, దేగల వంశీ, శివ, పుట్టి రవి, దేగల సతీష్,నక్క వెంకటేశ్వర్లు, సరేళ్ళ వెంకటేష్, శ్రీను , సందీప్, పల్లంటి వెంకట్ ,బట్టా రాఘవులు, రామకృష్ణ, కార్తీక్, సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల డుమ్మాతో అస్తవ్యస్తంగా గిరిజన వసతి గృహాలు.

**-జిల్లా లో గిరిజన వసతి గృహలలో లాపించిన అధికారుల పర్యవేక్షణ.**



**తరంగాలు /ఖమ్మం టౌన్ /**
అంతా నా ఇష్టం.ఇష్టాను రీతిలో గిరిజన వసతి గృహ సంక్షేమ అధికారణ్ణి తీరు.పట్టించుకొని జిల్లా అధికారణ్ణి. జిల్లాలో పలు గిరిజన వసతి గృహలలో వసతి గృహల అధికారులు అదే తీరు. పత్రికలల్లో కథనం వెలువడిన రోజే విధులకు డుమ్మా...చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వేడుకలు.ఖమ్మం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలుర వసతి గృహం 'బి' హాస్టల్ "సమస్యలకు నిలయంగా మారింది. గిరిజన హాస్టల్" పేరుతో కొన్ని పత్రికలలో కథనం వెలువడిన మరుసటి రోజే హాస్టల్ వార్డెన్ విధులకు డుమ్మా కొట్టినట్టు తెలుస్తుంది. ఉదయం 6 గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు హాస్టల్లో ఉండి విధి నిర్వహించవలసిన హాస్టల్ వార్డెన్ విధులు నిర్వహించకుండా, తన సొంత పనులు సక్కపెట్టుకుంటున్నట్లు తెలుస్తుంది. రాత్రిపూట విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు, దగ్గర ఉండి చూసుకోవాల్సిన హాస్టల్ వార్డెన్, విధులకు హాజరవ్వట్లేదని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ తెలిపారు. హాస్టల్ ను పర్యవేక్షించవలసిన ఏటీడీఓ అధికారులు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. హాస్టల్ వార్డెన్ విధులకు డుమ్మా కొట్టిన విషయంపై ఏ టి డి ఓ అధికారి సత్యవతిని ఫోన్లో వివరణ కోరగా హాస్టల్ వార్డెన్ ఎలాంటి లీవ్ లెటర్ పెట్టలేదని వాపోయారు. హాస్టల్ వార్డెన్ విధులకు డుమ్మా కొట్టిన విషయాన్ని ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## దశ దిన ఖర్మ కార్యక్రమంనకు హాజరైన మోకుదెబ్బ నాయకులు



తరంగాలు ప్రతినిధి/దుగ్గొండి :
దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామం బీసీ కాలనీకి చెందిన మోకుదెబ్బ మండల కార్యదర్శి,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పొగాకు రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తండ్రి సాంబయ్య గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం శనివారం జరిగింది. కీశే. సాంబయ్య గౌడ్ చిత్ర పటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సాంబయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఏరుకొండ కరుణాకర్ గౌడ్, గుండె బోయినా సుధాకర్ గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి రాములు గౌడ్,కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు
## నైతికతే నిజమైన స్వేచ్ఛ


-సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం
-జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
నైతికతే నిజమైన స్వేచ్ఛ మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ.. అంటే కళ్లెంలేని గుర్రంలా ఇష్టమొచ్చినట్లు జీవించడమా.. లేట్ నైట్ పబ్ కల్చర్.. నచ్చినట్లు ఉండటం.. ఇదే ఇప్పుడు స్వేచ్ఛగా మారిపోయింది. ఎలాంటి హద్దులు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడమే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఈ మితిమీరిన స్వేచ్ఛ ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నైతికత లేని స్వేచ్ఛ సమాజాన్ని ఎటు తీసుకెళుతుందో నిత్యం జరుగుతున్న ఘటనలే నిదర్శనం. నైతికంగా దిగజార్చే స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ కాదు. స్వేచ్ఛ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలపై జరుగుతున్న దాడిగా చెప్పొచ్చు స్వేచ్ఛ అనేది నైతికతకు పునాదులు వేయాలే కానీ, అనైతిక కార్యకలాపాలకు కారణం కాకూడదు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /
వాతావరణ శాఖ సమాచారం ప్రకారం 31-08-24 శనివారం నుండి బుధవారం04- 09 -24 వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ పంచాయతీ మరియు గ్రామ పరిధి లోని. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా అధికారులందరూ సమైక్యంగా పనిచేసే ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



తరంగాలు ప్రతినిధి/ఖమ్మం:
ఎన్ఆర్ఐ పేరేంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో నేలకొండపల్లి మండలం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ .. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోంది. క్యాన్సర్ పట్ల గ్రామాల్లో సరైన అవగాహన లేకపోవడంతో పాటు క్యాన్సర్ చికిత్స ఖరీదైనది కావడంతో క్యాన్సర్ బారినపడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి సమయంలో గ్రామీణ ప్రాంతాలకు వచ్చి ఉచిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. విదేశాల్లో ఉంటూ ఇక్కడ అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారై లకు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రజలు పలురకాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎవరు కూడా భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని మాట్లడినరు, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి తిరునాళ్ళ వేడుకలు

-ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ ఆర్





తరంగాలు/ అడవీదేవులపల్లి:
అడవీదేవులపల్లి మండలం బాలెంపల్లి, చిట్యాల గ్రామాలలో శ్రీ ఆంజనేయ స్వామి వారి తిరునాళ్ళ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ ఆర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా శేషారత్నం



తరంగాలు /మిర్యాలగూడ:
మిర్యాలగూడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా అండ్ శేషారత్నం శనివారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నకిరేకల్ నుంచి బదిలీపై వచ్చిన ఆమె బుధవారం బాధ్యతలు స్వీకరించడంతో కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.


## వర్షాకాలం అప్రమత్తం ఎంతో అవసరం

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి



బాలానగర్ తరంగాలు
వర్షాకాలంలో ప్రభలే అంటు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎడతెరిపి లేని వర్షాల పట్ల ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి సూచించారు. తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, చిన్న పిల్లలు ఉన్న ఇంట్లో మరి నీ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం దృష్ట్యా పరిమిత వేగంతోనే నడపాలని, విద్యుత్ స్తంబాలు, విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోకూడదని సూచించారు. రైతుల పొలాల్లో ఉంటే ఫోన్స్ మట్లాడవద్దని, ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, చెరువుల వద్దకు వెళ్లవద్దన్నారు. రోడ్డుపై నడిచేటపుడు అప్రమత్తంగా ఉండాలని, మ్యాన్ హెరీల్స్ గుంతలు పట్ల జాగ్రతలు ఎంతో అవసరమని, అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని వెంకట్ రెడ్డి వివరించారు.

## కల్వకుర్తి పోలీస్ వారి హెచ్చరిక



కల్వకుర్తి తరంగాలు
కల్వకుర్తి మండలంలోని రఘుపతి పేట గ్రామం దగ్గర దుందుభి వాగు ఉదృతం గా ప్రవహిస్తున్నది. విషయం తెలుసుకున్న ఇబ్రహీం,కల్వకుర్తి నాగార్జున ప్రవహిస్తున్న వాగుని పరిశీలించి, తెల్కపల్లి వైపు నకు వెళ్లే రహదారి ని మూసివేయడం జరిగింది. వరద ఉధృతి తగ్గేంత వరకు ఎవరు కూడా అటువైపు వెళ్లవద్దని హెచ్చరిక జారీ చేశారు.మీ యొక్క విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. వర్షాలకు బైకు లపై,కార్ లలో ప్రయాణం చేసేవాళు జాగ్రత్తగా ప్రయాణించాలని చెప్పారు.

## సయ్యద్ షా అఫ్జల్ బియబాని ఉర్సు ఉత్సవాలు





-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు పూర్తి...
-దర్గా పీఠాధిపతి సజ్జాద్ నశీన్ అల్ మారుఫ్ కుస్రుపాషా



తరంగలు ప్రతినిధి /వరంగల్ :
సెప్టెంబర్ 1వ తేదీ నుండి 3 తేదీ వరకు సయ్యద్ షా అఫ్జల్ బియబాని ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని, వాటిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సజ్జాద్ నశీన్ దర్గా పీఠాధిపతి కుస్రుపాషా పేర్కొన్నారు.శనివారం కాజీపేట దర్గాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా పీఠాధిపతి సజ్జాద్ నశీన్ అల్ మారుఫ్ ఖుస్రుపాషా, సభ్యులు మున్నార్ భక్తియారు బియబాని, మాజీ కార్పొరేటర్ అబ్బు బక్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుసుర్ పాషా మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో మూడు రోజులపాటు దర్గా ఉత్సవాలు జరుగుతాయని అన్నారు.ఈ మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు గంధం, రెండవ రోజు జాతర,మూడవరోజు ఫకీర్ల విన్యాసాలతో జాతర ముగుస్తుందని అన్నారు. ఉత్సవాలకు దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులు హాజరు అవుతున్నారని, జాతర వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆయన ప్రెస్ మీట్ లో తెలిపారు.

## బిజినెస్

# ఆ మూడు ఎయిర్ లైన్స్ మీద డీజీసీఏ చర్యలు..


### – ఎయిరిండియాకు రూ.10 లక్షల ఫైన్



దేశంలోని మూడు ఎయిర్ లైన్స్ మీద పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) చర్యలకు ఉపక్రమించింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఆకాశ, స్పైస్ జెట్ సంస్థల్లో వేర్వేరు లోపాల కారణంగా డీజీసీఏ ఈ నిర్ణయం తీసుకున్నది. ఎయిర్ ఇండియాపై రూ.10 లక్షల జరిమాన విధించింది. ఆకాశ ఎయిర్ సంస్థ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆకాశ ఎయిర్ 'ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఆల్ కెమిస్ట్ ఏవియేషన్' లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేసింది. ఆర్థిక సమస్యలతో సతమతం అవుతూ విమాన సర్వీసులు తగ్గించిన స్పైస్ జెట్ పై నిఘా పెంచింది. స్పాట్ చెక్స్, నైట్ నిఘా పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 7,8 తేదీల్లో నిర్వహించిన స్పెషల్ అడిట్ లో కొన్ని లోపాలు ఉన్నట్లు డీజీసీఏ నిర్ణయించింది. ఇక విమాన సర్వీసులు రద్దు చేసిన ప్రయాణికులకు పరిహారం చెల్లించనందుకు ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ సంస్థపై రూ.10 లక్షల జరిమాన విధించింది. ఆకాశ ఎయిర్ పలు రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఇటీవల నిర్వహించిన సమీక్షలో డీజీసీఏ నిర్ధారణకు వచ్చింది. ఈ విషయమై సమాధానం ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేసింది. సిబ్బందికి ప్రాక్టికల్ ట్రైనింగ్ సెషన్లు నిర్వహించినా, ఆకాశ ఎయిర్ వాటికి రెగ్యులేటరీ అప్రూవల్స్ పొందడంలో లేదని డీజీసీఏ గుర్తించింది. ఆకాశ ఎయిర్ ట్రైనింగ్ సంస్థ ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్ లోపాన్ని సరి చేయకపోవడంతో ఎయిర్ క్రాఫ్ట్ లో ఉన్న ట్రైనీ పైలట్, ఆన్ బోర్డ్ ఇన్ స్ట్రక్టర్ మరణించారు.

# యూపీఐ సర్కిల్..
# గూగుల్ పేలో కొత్త ఫీచర్లు

### –ఈరూపీ వోచర్ల జారీ,ట్యాప్అండ్‌పే పేమెంట్లూ షూరు




ప్రముఖ పేమెంట్స్ యాప్ గూగుల్ పేలో కొత్త ఫీచర్లను తీసుకొచ్చారు. ఇందులో భాగంగానే శుక్రవారం యూపీఐ సర్కిల్‌సహా మరికొన్నింటిని పరిచయం చేశారు. ముంబైలో 3 రోజులపాటు జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ (జీఎఫ్ఎఫ్) 2024 ముగింపు సందర్భంగా ఈ మేరకు గూగుల్ పే నుంచి ప్రకటనలు వచ్చాయి. కాగా, యూపీఐ సర్కిల్‌తో గూగుల్ పే వినియోగదారులు (ప్రైమరీ యూజర్లు) తమ కుటుంబ సభ్యులు, స్నేహితులను సెకండరీ యూజర్లుగా అనుమతించవచ్చు. దీంతో తమ బ్యాంక్ ఖాతాను లింక్ చేసుకోకుండానే ఇకపై వీరంతా కూడా ప్రైమరీ యూజర్ అకౌంట్ ద్వారానే డిజిటల్ చెల్లింపులను జరుపుకోవచ్చు.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) భాగస్వామ్యంతో దీన్ని తీసుకొచ్చింది. అలాగే ఈ సందర్భంగా యూపీఐ వోచర్స్ (ఈరూపీ)నూ గూగుల్ పే ప్రారంభించింది. ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలతోపాటు ప్రస్తుత యూపీఐ వినియోగదారులు వీటిని జారీ చేయవచ్చు. అంతేగాక రూపే కార్డుల కోసం ట్యాప్అండ్‌పే చెల్లింపుల సౌకర్యాన్నీ కల్పించింది. ఈ పేమెంట్స్ కోసం రూపే కార్డుదారులు తమ మొబైల్ ఫోన్లను కార్డులతో అనుసంధానించుకోవాల్సి ఉం టుంది. యూపీఐ లైట్ కోసం ఆటోపే ఆప్షన్, యాప్‌పై క్లిక్‌పే క్యూఆర్ కోసం సపోర్ట్‌నూ అందిస్తున్నది. కాగా, ఆర్థిక వ్యవస్థలో డిజిటలైజేషన్‌ను మరింత విస్తృతపర్చడానికి ఈ నెలలో జరిగిన ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన అనుమతుల మేరకే ఈ ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయి

# ఆర్థికాభివృద్ధిలో విదేశీ వాణిజ్యం కీలకం శశాంక్ గోయల్

ప్రపంచ ఆర్థికాభివృద్ధిలో, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విదేశీ వాణిజ్యం, పెట్టుబడులు కీలకపాత్ర పోషిస్తాయని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ) కేంద్రం డైరెక్టర్ జనరల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయల్ చెప్పారు. విదేశీ వాణిజ్యం కేవలం జీడీపీని మాత్రమే కాదు.. ఉద్యోగావకాశాలు, వేతనాలను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఐటెక్ విభాగం సహకారంతో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈజిప్ట్ వాణిజ్య దౌత్యవేత్తల శిక్షణా కోర్సు శుక్రవారం




ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోయల్ మాట్లాడుతూ.. ఈజిప్ట్, భారత్ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు చారిత్రాత్మకంగా ఉన్నాయని గుర్తుచేశారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఈజిప్ట్ వాణిజ్య దౌత్యవేత్తలకు, వారి దేశాభివృద్ధికి దోహదపడేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందిస్తాయని చెప్పారు. అనంతరం ఈజిప్ట్ వాణిజ్య దౌత్యవేత్తలకు కోర్సు పూర్తి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ డాక్టర్ మాధవి రవులపాటి, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# కోహ్లి కంటే జో రూట్ అత్యుత్తమం

### –ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్

భారత క్రికెటర్లపై అక్కసు వెల్లగక్కడంలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్లతో పాటు ఇంగ్లండ్ ప్లేయర్లు ఎప్పుడూ ముందుంటారు. టీమిండియా ప్లేయర్ల కంటే తమ ఆటగాళ్లే గొప్ప అంటూ తరుచూ వ్యాఖ్యలు చేస్తుంటారు. అయితే అవన్నీ భారత్‌తో సిరీస్ లేదా మ్యాచ్‌లు జరిగే సమయంలో అంటుంటారు. కానీ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ఈ సారి భిన్నంగా టీమిండియా అభిమానులను హర్ట్ చేసేలా ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లి కంటే జో రూట్ అత్యుత్తమం అంటూ అర్థం వచ్చేలా మైకేల్ వాన్ ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. గణాంకాలు వివరిస్తూ పోస్ట్ పెట్టాడు. "టెస్టు ఫార్మాట్‌లో కోహ్లి 191 ఇన్నింగ్స్‌ల్లో 49.16 సగటుతో 8848 పరుగులు చేశాడు. 29 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు బాదాడు. అత్యధిక స్కోరు 254. ఇక జో రూట్ 264 ఇన్నింగ్స్‌ల్లో 50.72 సగటుతో 12274 పరుగులు చేశాడు. 33 సెంచరీలు, 64 హాఫ్



సెంచరీలు సాధించాడు. అత్యధిక స్కోరు 254" ఈ గణాంకాలను మైకేల్ వాన్ ఓ పేపర్ మీద రాసి పోస్ట చేసి.. మార్నింగ్ ఇండియా అంటూ క్యాప్షన్ రాసుకొచ్చాడు. దీనికి కోహ్లి అభిమానులు కౌంటర్ ఇస్తున్నారు. వన్డే, టీ20ల గణాంకాలు కూడా మెన్షన్ చేయాలని కామెంట్లు చేస్తున్నారు. అలాగే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కోహ్లి సెంచరీలతో రూట్ సెంచరీలను పోల్చాలని పేర్కొంటున్నారు. వన్డేల్లో కోహ్లి 283 ఇన్నింగ్స్‌ల్లో 58.18 సగటులో 13906 పరుగులు చేశాడు. 50 సెంచరీలు, 72 హాఫ్ సెంచరీలు బాదాడు. ఇక రూట్ 160 ఇన్నింగ్స్‌ల్లో 47.61 సగటుతో 7516 పరుగులు సాధించాడు. 16 శతకాలు, 39 అర్ధశతకాలు మాత్రమే బాదాడు. కాగా, శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో జో రూట్ శతకం సాధించిన విషయం తెలిసిందే. దీంతో టెస్టుల్లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్‌గా కుక్ (33) సరసన నిలిచాడు. అంతేగాక యాక్టివ్ ప్లేయర్లలో అత్యధిక శతకాలు బాదిన రెండో ఆటగాడిగా రూట్ (49) నిలిచాడు. అగ్రస్థానంలో విరాట్ కోహ్లి (80) ఉన్నాడు. దీంతో మైకేల్ వాన్.. కోహ్లి – రూట్ టెస్టుల రికార్డును పోలుస్తూ ట్వీట్ చేశాడు.

# 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదిన ప్రియాన్ష్ ఆర్య

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ టీ20లో సౌత్ ఢిల్లీ వర్సెస్ నార్త్ ఢిల్లీ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో సంచలనాలు నమోదవుతున్నాయి. మొదట బ్యాటింగ్ చేసిన సౌత్ ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 308 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ ఆయుష్ బదోని విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. 55 బంతుల్లో 165 పరుగులు చేశాడు. 8 ఫోర్లు, 19 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఆయుష్‌తో పాటు ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య కూడా శతకంతో చెలరేగాడు. 50 బంతుల్లో 120 పరుగులుసాధించాడు. 10 ఫోర్లు, 10 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ క్రమంలో ప్రియాన్ష్ ఒకే ఓవర్‌లో ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లతో ఊచకోతకు దిగాడు. స్పిన్నర్ మనన్ భరద్వాజ్ వేసిన 12 ఓవర్‌లో ఆరు బంతుల్ని స్టాండ్స్‌కు తరలించాడు. ఢిల్లీ టీ20 లీగ్‌లో 23 ఏళ్ల ప్రియాన్ష్ నిలకడగా పరుగుల వరద పారిస్తున్నాడు.



గత ఏడు మ్యాచ్‌ల్లో మాస్ ఇన్నింగ్స్‌లతో అలరిస్తున్నాడు. వరుసగా 57(30 బంతుల్లో), 82(51 బంతుల్లో), 53(32 బంతుల్లో), 45(26 బంతుల్లో), 107౨(55 బంతుల్లో), 88(42 బంతుల్లో), 24(9 బంతుల్లో), 120(50 బంతుల్లో) పరుగులు చేశాడు. ఏడు ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు బాదడం గమనార్హం. మరికొన్ని నెలల్లో జరగనున్న ఐపీఎల్ మెగా వేలంలో ప్రియాన్ష్ భారీ ధరకు పలికే అవకాశాలు ఉన్నాయి. ఇక భారీ శతకంతో చెలరేగిన ఆయుష్ బదోని లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 2022 సీజన్‌లో అరంగేట్రం చేసిన బదోని ఐపీఎల్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు. 42 మ్యాచ్‌ల్లో 24.38 సగటుతో 634 పరుగులు చేశాడు. గత 2024 సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 29.38 సగటు, 137 స్ట్రైకరేటుతో 235 పరుగులు సాధించాడు.

## స్పోర్ట్స్

# గాయం బారిన పడ్డ సూర్యకుమార్



బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. టెస్టుల్లో పునరాగమనమే లక్ష్యంగా బుచ్చిబాబు ఇన్విటేషనల్ టోర్నమెంట్ బరిలోకి దిగిన సూర్య గాయం బారిన పడ్డాడు. శుక్రవారం తమిళనాడుతో మ్యాచ్ సందర్భంగా అతడి చేతికి గాయమైంది. దాంతో దులిప్ ట్రోఫీకి మిస్టర్ 360 దూరమయ్యే అవకాశం ఉంది. బంగ్లాతో టెస్టు సిరీస్ సమయానికి సూర్య అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. 2023 ఫిబ్రవరిలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ ద్వారా సూర్యకుమార్ యాదవ్ భారత్ తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఆపై అతడికి మళ్లీ టెస్టు జట్టులో స్థానం దక్కలేదు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్ ద్వారా రీఎంట్రీ ఇవ్వాలని భావించిన సూర్య.. ముంబై తరఫున బుచ్చిబాబు టోర్నీలో బరిలోకి దిగాడు. తమిళనాడు మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగులు చేసిన సూర్య.. అనంతరం ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. దాంతో ఇప్పుడు దులిప్ ట్రోఫీలో పాల్గొనడంపై సందిగ్ధం నెలకొంది. సూర్యకుమార్ యాదవ్ గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే.. అతడి టెస్టు రీఎంట్రీ కల ఇప్పట్లో కష్టమే. సూర్య ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యినట్లు ఉంది. సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభం కానుంది. దులిప్ ట్రోఫీ ప్రదర్శన ఆధారంగా బీసీసీఐ సెలెక్టర్లు కొంతమందిని ఎంపిక చేయనున్నారు. సీనియర్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు దులిప్ ట్రోఫీ ఆడకుండా విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే.

# కానిస్టేబుల్‌గా.. ఖైదీగా విజయ్ దేవరకొండ నటవిశ్వరూపం



జయాపజయాలకు అతీతమైన ఇమేజ్ విజయ్ దేవరకొండది. ప్రస్తుతం ఆయన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇటీవలే శ్రీలంకలో భారీ షెడ్యూల్‌ని పూర్తి చేసుకుని చిత్రబృందం హైదరాబాద్ చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ని మొదలుపెట్టారు. ఇదిలావుంటే.. ఈ సినిమా విషయంలో ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి వెలుగు చూసింది. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్‌గా, ఖైదీగా రెండు రకాలుగా కనిపించనున్నారట. ఇందుకోసం ఆయన ప్రత్యేకమైన ఓ లుక్‌ని కూడా సెట్ చేసుకున్నారట. ఇందులో విజయ్ దేవరకొండ నటవిశ్వరూపాన్ని చూస్తారని చిత్రబృందం చెబుతున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 75శాతం పూర్తయింది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చిలో విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: అనిరుధ్.




# ఓటీటీలోకి 'కమిటీ కుర్రోళ్ళు'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.?

యువ నటులు సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులుగా వచ్చిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించగా.. నిహారిక కొణిదెల సమర్పణలో పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించారు. చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం ఆగస్టు 9న రిలీజై మంచి విజయం సాధించింది. ఇక ఇన్ని రోజులు థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ను పంచుకుంది ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్?లో ఈ సినిమా త్వరలో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గోదావరి జిల్లాల్లో పురుషోత్తంపల్లి అనే గ్రామంలో జరిగే భరింకాళమ్మతల్లి జాతరకు దానిలో భాగంగా చేసే బలి చేటకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. అయితే ఈ జాతర జరిగే క్రమంలో ఆ ఊరిలో సర్పంచ్ ఎన్నికలు వస్తాయి. దీంతో ఈ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ఊరి కుర్రాళ్లలో ఒకడైన శివ (సందీప్ సరోజ్) ముందుకొస్తాడు. అయితే శివ ఎన్నికలలో నిలబడిన అనంతరం ఏం జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో ఎవరు గెలిచారు? భరింకాళమ్మతల్లి జాతరకు శివకు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.సందీప్ సరోజ్, యస్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాధ్ వర్మ, ప్రసాద్ బెహరా, మణికంఠ పరసు, లోకేష్ కుమార్ పరిమి, శ్యామ్ కళ్యాణ్, రఘువరన్, శివ కుమార్ మట్టా, అక్షయ్ శ్రీనివాస్ రాధ్యా, తేజస్వీ రావు, టీనా శ్రావ్య, విషిక, షణ్ముఖి నాగుమంత్రి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# పెళ్లంటే కేజీఎఫ్ యాక్షన్ డ్రామా..

## వివాహంపై సమంత విరక్తి

పెళ్లిలో తాను ధరించిన తెల్లని వస్త్రాలను నల్లని గౌన్‌గా మార్చుకున్నది సమంత. అవార్డు షో కోసం డిజైనర్ క్రేషా బజాజ్ ఈ గౌన్‌ని డిజైన్ చేశారు. ఇటీవలే ఈ గౌన్‌ని ఇన్‌స్టాలో షేర్ చేశారు సమంత, క్రేషా బజాజ్. ఇదిలావుంటే.. ఏ విషయాన్నయినా కుండ బద్దలు కొట్టేలా మాట్లాడే సమంత.. ఇటీవల పెళ్లి గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. పనిలోపనిగా దర్శక, నిర్మాత కరణ్ జోహార్‌ని ఉద్దేశించి ఛలోక్తులు విసిరింది 'సంతోషంగా లేని వివాహాలకు కారకుడు కరణ్‌జోహార్. అతడి దృష్టిలో వివాహం ఆదర్శవంతమైనది. ఆ భావనను, వివాహ లెహంగాలపై తనకున్న మక్కువను తెరపై చూపిస్తుంటాడు. చాలామందికి పెళ్లి విషయంలో అపోహకు కారణం అయ్యాడు. అతను పెళ్లిని 'కభీ ఖుషీ కభీ ఘమ్' అంత అందంగా చూపిస్తాడు. కానీ నిజానికి అది 'కేజీఎఫ్' లాగా యాక్షన్, డ్రామా, సంఘర్షణలతో నిండివుంటుంది' అంటూ ఓ వైపు కరణ్‌ని ఆటపట్టిస్తూనే.. మరోవైపు పెళ్లిపై తన విరక్తిని కూడా ప్రకటించింది సమంత.






# ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా.. పుష్ప 3 ఆన్ కార్డ్స్

స్టార్ హీరోల సినిమాల గురించి చిన్న లీక్ అందితే చాలు... సెలబ్రేషన్స్ మామూలుగా ఉండవు. అసలే సెలబ్రేషన్ మోడ్‌లో ఉన్న అల్లు ఆర్మీకి ఇప్పుడు మరో ఆసక్తికరమైన విషయం తెలిసింది. పండగే గురూ అంటున్నారు ఫ్యాన్స్. ఇంతకీ ఆ విషయం ఏంటి? పుష్ప మూవీకి దాంతో లింకేంటి? చూసేద్దాం రండి....పుష్ప2 ఈ డిసెంబర్ 6కి రావడం పక్కా. వంద రోజుల కౌంట్‌డౌన్ జోరుగా సాగుతోంది. మరోవైపు పుష్ప2తో ఈ కథకి ఎండ్ కార్డు పడదనే విషయం లీక్ అయింది. పుష్ప3లో తన రోల్ ఇంకా మెరుగ్గా ఉంటుందని రావు రమేష్ చెప్పిన మాటలు స్పీడందుకున్నాయి. దీన్ని బట్టి పుష్ప3 పక్కా అనే టాపిక్ ఫిల్మీ సర్కిల్స్ లో మోత మోగిపోతోంది.మరి పుష్ప2 పూర్తవగానే అల్లు అర్జున్ సేమ్ లుక్‌లో పుష్ప3ని కంప్లీట్ చేస్తారా లేకుంటే మధ్యలో ఇంకో సినిమా చేస్తారా? పుష్ప2 పూర్తవగానే రామ్‌చరణ్‌తో సినిమా చేయాలి సుకుమార్. ఇప్పుడప్పుడే చెర్రీ ఫ్రీ అయ్యే పరిస్థితి లేదు.. సో పుష్ప3 వర్క్ తోనే కంటిన్యూ అవుతారా సుకు...?పుష్ప2 తర్వాత బన్నీ... అట్లీతో సినిమా చేస్తారని అంతా అనుకున్నారు. కానీ ఈ మధ్య ఆ ప్రాజెక్టు గురించి చడీచప్పుడూ లేదు. అట్లీ నార్త్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారనే టాక్ వస్తోంది. మరి త్రివిక్రమ్‌తో సినిమా చేసే ఆలోచనలో ఉన్నారా ఐకాన్ స్టార్?అల్లు అర్జున్ కోసం త్రివిక్రమ్ రాస్తున్న స్క్రిప్ట్ మామూలుగా ఉండదు. దాని ప్రీ ప్రొడక్షన్‌కే ఏడాది పడుతుంది. అంత భారీ స్క్రిప్ట్ అది అని ఆల్రెడీ ఊరిస్తున్నారు బన్నీ వాసు... ఈ నేపథ్యంలో బన్నీ నెక్స్ట్ ఎటు వెళ్తారనే డైలమా మాత్రం కంటిన్యూ అవుతోంది అల్లు ఆర్మీలో...

# హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నా..మోహన్ లాల్

జస్టిస్ హేమ కమిటీ నివేదిక మలయాళ చిత్రపరిశ్రమను కుదిపేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కేవలం 'అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్' ను లక్ష్యంగా చేసుకోవద్దని 'అమ్మ' మాజీ అధ్యక్షుడు మోహన్ లాల్ విజ్ఞప్తి చేశారు. హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నామని. ఆ నివేదికను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైనదేనన్నారు. అన్ని ప్రశ్నలకు 'అమ్మ' సమాధానం ఇవ్వడం సాధ్యం కాదన్నారు. మలయాళ చిత్రపరిశ్రమ.. చాలా కష్టపడి పనిచేసే పరిశ్రమ అని, ఇందులో చాలామంది ఉన్నారని, అందరినీ నిందించలేమని తెలిపారు. ఈ వ్యవహారంలో దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో దయచేసి పరిశ్రమను నాశనం చేయకండని విజ్ఞప్తి చేశారు. దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఇటీవలే 'అమ్మ' అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**